

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

26 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


## వేంకటాద్రి నిలయ వసతి భవనం ప్రారంభించిన ఉపరాష్ట్రపతి, సీఎం

### పాల్గొన్న మంత్రులు లోకేష్, ఆనం, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



వివరాలు 2లో

- తిరుమలలో పీఏసీ-5ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు
- ఏఐ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన ఉపరాష్ట్రపతి, సీఎం
- పాల్గొన్న టీటీడీ బోర్డు మెంబర్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి






## శ్రీ మధుకైటభ వధ అలంకారం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లా జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా నాల్గవ రోజు గురువారం శ్రీ కామాక్షితాయి అమ్మవారు శ్రీ మధుకైటభ వధ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పుణ్యాహవాచనం, కలశ పూజలు, రాత్రి సామూహిక కుంకుమార్చన, మహా నవావరణ పూజ నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్య ప్రదర్శన, విద్యుత్ దీపాలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు, త్రాగునీరు, అన్నప్రసాద వితరణ, శానిటేషన్, ఉచిత వైద్య శిబిరం ను సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు.

## ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వంలో ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గురువారం శాసన మండలిలో మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఉద్యోగస్తులకు పీఆర్సీ అమలు చేయకుండా ఐఆర్‌ను తీసుకు వచ్చింది చంద్రబాబు నాయుడు కాదా ? అని ప్రశ్నించారు. ఎప్పుడు పీఆర్సీ వేసి.. దాని గడువు పూర్తయిన ఏడాదిలోగా ఐఅర్‌ను ప్రకటించాల్సి ఉంటుందన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో పిఆర్సి గడువు పూర్తయి రెండేళ్లు అవుతున్నప్పటికీ ఐఅర్‌ను ప్రకటించకపోవడం ఉద్యోగస్తుల ఆశలపై నీళ్లు చల్లడమేనన్నారు. ఉద్యోగస్తులు చరిత్రలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితిని చూసి ఉండరన్నారు. ఇప్పటికే ఉద్యోగస్తులకు సంబంధించి నాలుగు డిఏలను పెండింగ్‌లో పెట్టారని, అలాగే రెండున్నర ఏళ్లు గడుస్తున్నా.. ఐఅర్ ప్రకటించకపోవడమనేది కూటమి ప్రభుత్వంలోని జరిగిందన్నారు. గతంలో కోవిడ్‌లాంటి విపత్కర పరిస్థితుల కారణంగా కొంత బకాయిలు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నాను.. ఉద్యోగస్తులందరికీ విడతలవారీగా ఇస్తానని చెప్పి కొన్ని క్లియర్ చేయడం జరిగిందన్నారు. కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ బకాయిలను క్లియర్ చేస్తామని, గత ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు సంబంధించి 20 వేల కోట్ల బకాయిలన్నింటిని తాము చెల్లిస్తామని చెప్పి ఈరోజు అవి చెల్లించకపోగా

-మిగతా 2లో

## వారాహి సిల్క్స్

### నూతన షోరూమ్ ప్రారంభం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

సాంప్రదాయ వస్త్రాలకు, ఫ్యాషన్ వస్త్రాలకు పెట్టింది పేరు వారాహి సిల్క్స్.. నెల్లూరులో వారాహి సిల్క్స్ నూతన మూడవ షోరూంను మినీ బైపాస్ రోడ్ వద్ద అత్యంత వైభవంగా గురువారం ప్రారంభించారు.





### స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి

## సంకల్పం కావాలి

### కలెక్టర్ హిమాన్షు శుక్ల

స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టారు.

వివరాలు 02లో

# జీఎస్టీ ప్రతిఫలాలను ప్రజలకు అందించండి : 4వ రోజు అవగాహనలో కేతంరెడ్డి వినోద్‌రెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రతిఫలాలను వ్యాపారులు సామాన్య ప్రజలకు అందించాలని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి సూచించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన జీఎస్టీ 2.0 కార్యక్రమంపై అవగాహన 4వ రోజుకు చేరుకుంది. గురువారం నెల్లూరు సిటీ పరిధి లోని పెద్ద బజారు సెంటర్‌లో స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించారు. జీఎస్టీ అమలుపై స్థానికులకు ఉన్న అపోహలను తొలగించారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు తెచ్చి.. పేద, మధ్య తరగతి ప్రజలపై ధరల భారం తగ్గించిందన్నారు. నిత్యం ఇళ్లలో ఉపయోగించే వస్తువులపై కేంద్రం పన్నులు లేకుండా చేసిందన్నారు. అటు ప్రజలపై భారం తగ్గిస్తూనే.. ఉత్తమ సేవలు అందిస్తూ జీవన ప్రమాణాలు పెంచుతోందన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజాధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామనీ పెరుగుతుందన్నారు. కేంద్ర, ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. తమను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని చెప్పారు. అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి నారాయణ సహకారంతో నెల్లూరు సిటీతో పాటు జిల్లా అభివృద్ధి దిశగా పయనిస్తోందని వివరించారు. జీఎస్టీ ద్వారా కలుగుతున్న లబ్ధిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలకు తమ మద్దతు ఇలాగే కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో 42, 43 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ ఎండి జాఫర్ షరీఫ్, 43 డివిజన్ టిడిపి అధ్యక్షులు షేక్ జమీర్, టిడిపి మైనారిటీ నాయకులు న్యామతుల్లా, సయ్యద్ నౌషాద్, షేక్ ఫజల్ అహమద్, సయ్యద్ ముజహర్, డేవిడ్ జాన్, మహిళా క్లస్టర్ ఇంచార్జ్ గౌసున్నిసా, సుబహాని, ఖాదర్ బాష, వినయ్, కుక్క ప్రభాకర్, ఝాన్సీ, జవాద్‌లతో పాటు బొందిలి కార్పొరేషన్ మాజీ రాష్ట్ర ఛైర్మెన్ కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి సిల్క్స్ నూతన షోరూమ్ ప్రారంభం

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారాహి సిల్క్స్ మేనేజింగ్ డైరక్టర్లు మణిదీప్ యేచూరి, డాక్టర్ స్పందన మద్దుల, సినీనటి, ప్రసిద్ధ యాంకర్ సుమ కనకాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీనటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. వారాహి సిల్క్స్ ఎప్పుడూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా నాణ్యతతో కూడిన డిజైన్స్ కలెక్షన్స్ అందిస్తోందని, నెల్లూరు ప్రజలు వారిని ఆదరించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ఈ సందర్భంగా షోరూం వారికి అభినందనలు తెలిపారు. అనంతరం వారాహి సిల్క్స్ షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా మేనేజింగ్ డైరక్టర్లు శ్రీ మణిదీప్ యేచూరి, డాక్టర్ స్పందన మాట్లాడుతూ.. మా వారాహి సిల్క్స్ ప్రచారకర్త, సినీనటి కుమారి మీనాక్షి చౌదరి షోరూంను ప్రారంభించటం, సుప్రసిద్ధ సినీనటి, యాంకర్ సుమ కనకాల ప్రారంభోత్స కార్యక్రమంలో పాల్గొనటం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. వారాహి సిల్క్స్, నెల్లూరు షోరూం ఖాతాదారులకు అత్యంత సౌకర్యంగా, షాపింగ్ చేయుటలో గొప్ప అనుభూతిని పొందేవిధంగా సువిశాలమైన భవనంలో ప్రారంభించామని, రాబోయే దసరా, దీపావళి, వివాహాది వేడుకలకు కావలసిన అన్ని రకార సంప్రదాయ, ఆధునికత మేళవించిన విస్తృత శ్రేణి వస్త్ర సంపదను షోరూంలో అందుబాటులో ఉంచామని వారు తెలిపారు. అంతేకాక సాంప్రదాయత, సమకాలిత, నైపుణ్యత కలబోసి నేసిన వేలాది రకాల అద్భుతమైన చీరలకు ప్రత్యేక గమ్య స్థానం వారాహి సిల్క్స్ అని వారు పేర్కొన్నారు. సాంప్రదాయత నిండిన సౌందర్య వస్త్రాలకు తమ షోరూం పెట్టింది పేరని వివరించారు. నెల్లూరు షోరూం ప్రారంభోత్సవం, దసరా పండుగ సందర్భంగా ఖాతాదారులకు అమూల్యమైన ఆఫర్లను అందిస్తున్నామని వారు తెలిపారు. రూ.10 వేల కొనుగోలుపైన 22 క్యారట్ బంగారు నాణెం అందిస్తున్నామని, ఈ ప్రత్యేక ఆఫర్ ఈనెల 25వ తేదీ నుండి అక్టోబర్ 5వ తేదీ వరకు తమ నెల్లూరు షోరూం వద్ద మాత్రమే ఉంటుందని, ఖాతాదారులు ఈ అద్వితీయమైన ఆఫర్లను అందుకోవలసినదిగా వారు ఆహ్వానిస్తున్నారు. తమ షోరూంలో అత్యంత నాణ్యమైన వస్త్రాలను ఆకర్షణీయమైన ధరలకే అందిస్తామని, అన్ని రకాల వేడుకలకు, పండుగలకు కావలసిన పట్టు చీరలు దగ్గర నుంచి కాటన్ చీరలు వరకు అందుబాటులో ఉంటాయని వివరించారు. అనంతరం సినీ నటి, యాంకర్ సుమ కనకాల షోరూం అంతటా తిరుగుతూ తమ సహజ ధోరణిలో సందడి చేశారు. వారాహి సిల్క్స్ ప్రచారకర్త మీనాక్షి చౌదరి షోరూంనకు విచ్చేసిన పలువురితో కరచాలనం చేస్తూ.. సందడి సందడిగా కనిపించారు.




## ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఆ బకాయిలను 30 వేల కోట్లకు చేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఉద్యోగస్తులకు సంబంధించిన బకాయిలు 30 వేల కోట్లకు చేరుకున్నది ఏనాడు జరగలేదన్నారు. ఈ పరిస్థితుల్లో ఉద్యోగస్తులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగస్తులకు సంబంధించి వారు ఇల్లు కట్టుకోవాలన్న, పెళ్లి చేయాలన్న, ఇలా ఏ శుభకార్యాలైన, చేయాలంటే అప్పులు చేసి ఆయా కార్యక్రమాలను జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగస్తుల బకాయిలను ఈ రోజుకీరోజు చెల్లించాల్సిన అవసరం లేదని, ఒక నిర్దిష్ట టైం పీరియడ్ పెట్టి ఉద్యోగస్తులకు దశలవారీగా చెల్లిస్తామని హామీ ఇవ్వమని వైసీపీ అడుగుతుంటే కూటమి నేతలు వెటకారంగా మాట్లాడుతూ రివర్స్ పీఆర్సీ అని అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కూటమి నేతలు రివర్స్ పీఆర్సీ అని మాట్లాడుతున్నారే ఆరోజు 23శాతం ఒక పీఆర్సీని వేయడం జరిగిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ దిగిపోయే సమయంలో 20 శాతం ఐఅర్ ఇస్తే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత 20 శాతాన్ని మార్చి 27 శాతం ఐఅర్‌ను ఉద్యోగస్తులకు ఇచ్చారని తెలిపారు. కోవిడ్ సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఉద్యోగస్తులు అందరికీ జగన్మోహన్ రెడ్డి సమయానికి వేతనాలు చెల్లించారని తెలిపారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 23శాతం పీఆర్సీ చేశారే తప్ప అది రివర్స్ పీఆర్సీ కాదని తెలిపారు. ఒక పీఆర్సీ వేసి దానిని తగ్గించి ఉంటే అది రివర్స్ పీఆర్సీ అవుతుందే తప్ప ఇది రివర్స్ పీఆర్సీ ఎలా అవుతుందో కూటమి నేతలు సమాధానం చెప్పాలన్నారు. ఆర్థిక శాఖ మంత్రి ఉద్యోగస్తులను, ఉపాధ్యాయులను అవహేళన చేసే విధంగా శాసనసభలో మాట్లాడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఐఅర్‌ను విడుదల చేసి పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి త్వరగా పీఆర్సీని ప్రకటించాలని, అలాగే ఉద్యోగస్తులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేసి ఉద్యోగస్తులకు సంబంధించిన బకాయిలను ఈ నాలుగింటిని త్వరగా విడుదల చేయాలని వైసీపీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వేంకటాద్రి నిలయ వసతి భవనం ప్రారంభించిన ఉప రాష్ట్రపతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సిపి రాధాకృష్ణన్‌కి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లతో కలిసి ఆలయ మహాద్వారం వద్ద ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లతో కలిసి తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం అత్యాధునిక వసతులతో నిర్మించిన వేంకటాద్రి నిలయం ప్రారంభోత్సవంలో కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ముందస్తు బుకింగ్ లేకున్నా భక్తులకు వసతి కల్పించేలా రూ.102 కోట్లతో నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. ఇందులో ఒకేసారి 4 వేల మందికి ఉచిత వసతి సౌకర్యం కల్పించవచ్చు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24 గంటలూ వేడి నీటి సదుపాయం ఇందులో ఉన్నాయి. ఒకేసారి 80 మంది తలనీలాల సమర్పణకు వీలుగా కల్యాణకట్ట ఏర్పాటు చేశారు. ఒకేసారి 1400 మంది భోజనానికి వీలుగా రెండు డైనింగ్ హాళ్లు ఏర్పాటు చేయగా.. వసతి గృహం బుకింగ్ కౌంటర్లను ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు నాయుడులతో కలిసి ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ పరిచయం.. ప్రత్యేకం

తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌కి చంద్రబాబు సీఎం చంద్రబాబు నాయుడు.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ప్రత్యేకంగా పరిచయం చేశారు. గురువారం పీఏసీ-5 ప్రారంభోత్సవం నేపథ్యంలో విచ్చేసిన ఉప పరాష్ట్రపతికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మను.. చంద్రబాబు ఉప రాష్ట్రపతికి పరిచయం చేశారు. కోవూరు ఎమ్మెల్యేగా, టిటిడి బోర్డుమెంబర్‌గా మంచి సేవలు అందిస్తున్నారని ప్రశంసలు అందించారు. నిస్వార్థం గా సేవలందిస్తున్న ప్రశాంతమ్మకు దక్కిన గౌరవం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల పిలుపునిచ్చారు. గురు వారం ఉదయం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియతిరుగుతూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను శుభ్రం చేసిన కలెక్టర్ ప్రతి ఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తినింపారు. స్వర్ణాల చెరువు ప్రాంతంలో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడు తూ.. అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. వారంలో ఒకరోజు ఒక గంటసేపు మన పరిసరా లను ప్రతి ఒక్కరూ శుభ్రం చేసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం గా చెప్పారు. కేవలం మన ఇల్లు శుభ్రంగా ఉండడమే కాదు, మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి కర్తవ్యంగా ఉద్బోదించారు. స్వచ్ఛత అనే మన మనసులో నుంచి రావా లని, ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందడుగు వేస్తే స్వచ్ఛభారత్ సాకార మవుతుందన్నారు. పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతున్న బారాషహీద్ దర్గాలో పారిశుద్ధ్య నిర్వహణకు మున్సిపల్ కార్పొరేషన్ ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలందరూ కూడా దర్గాను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సమాజహితం కోసం ప్రతిఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు, ఎన్‌సిసి విద్యార్థులు కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిష నర్ చెన్నుడు, హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం థర్మల్ కేంద్రం భూములను రైతులకు ఇచ్చేయండి

### జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం కేంద్రంగా సూపర్ క్రిటికల్ అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి తీసుకున్న భూములు తిరిగి రైతులకు ఇచ్చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రం శ్రామిక భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముత్తుకూరు మండలం నాలుగో మహాసభలో ఈ భూములపై వ్యవసాయ కార్మిక సంఘం తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో అనేక అంశాలను మహాసభ దృష్టికి వ్యవసాయ కార్మికులు తీసుకొచ్చారు. కృష్ణపట్నం గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు, సిపిఎం పార్టీ నాయకులు కరణం వెంకటసుబ్బయ్య కృష్ణపట్నం థర్మల్ కేంద్రం భూముల విషయాన్ని ప్రస్తావించారు. 18 సంవత్సరాలగా భూములు నిరుపయోగంగా ఉన్నాయని ప్రాజెక్ట్ నిర్మాణం లేకపోగా ఉపాధి ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కృష్ణపట్నం పోర్టు, బిపిసిఎల్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు తీసుకున్న భూములు వివరాలు తెలియపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇప్పటివరకు సమాధానం లేదని అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శ చేశారు. ఈ భూములపైన పోరాటం చేస్తామని, రైతులకు అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం తీర్మానం చేయడం జరిగింది. ఇదిలా ఉండగా మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకమ రాజు, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, ఉపాధ్యక్షుడు నక్కా రాదయ్య, సిపిఎం నాయకులు శ్రీనివాసులు, అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో..

# ముగ్గురు నిందితులకు పదేళ్ల జైలు శిక్ష



### రూ.20వేలు జరిమానా

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణానికి చెందిన ఒక మైనర్ బాలికపై దారుణంగా అత్యాచారయత్నానికి పాల్పడినాడనే ఆరోపణలపై నమోదైన కేసులో అదే ప్రాంతానికి చెందిన నిందితుడు లగుసాని ప్రసాద్‌పై ఆరోపణలు సాక్ష్యాధారాలతో రుజువైనందున నిందితుడికి 10 సంవత్సరాల జైలుశిక్ష, రూ.20వేల రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి సిరిపిరెడ్డి సుమ గురువారం తీర్పు చెప్పారు. అలాగే ఇదే కేసులో నిందితులైన మొదటి నిందితుడు భార్య లగుసాని గాయత్రి, మరో నిందితుడు కొంగర రవీంద్రబాబు ఈ సంఘటనలో నేరాన్ని ప్రోత్సహించారని ఆరోపణ రుజువైనందున వారికి కూడా ఒక్కొక్కరికి పదేళ్ల జైలు శిక్ష, 20వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. కాగా ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులపై ఆరోపణలు రుజువు కానందున వారిపై కేసు కొట్టి వేశారు. కేసు వివరాలు ఉన్నాయి.. పొదలకూరు బాలాజీ నగర్‌కు చెందిన నిందితుడు లఘుసాని ప్రసాద్ జులాయిగా తిరిగేవాడు. ఈయనకు అదే ప్రాంతానికి చెందిన ఒక మైనర్ బాలికపై కన్ను పడింది. సెప్టెంబర్.20.2015 రాత్రి సమయంలో నిందితుడు ప్రసాద్ ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారయత్నానికి పాల్పడినట్లు, మిగతా నిందితులు నేరాన్ని ప్రోత్సహించినట్లు పొదలకూరు పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కేసు అనంతరం పోలీసులు ఐదు మంది నిందితులపై కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం న్యాయమూర్తిపై తీర్పు చెప్పారు. నెల్లూరు జిల్లా ఎస్పీగా చార్జి తీసుకున్న జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఇలాంటి మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులలో శిక్షలు పడేవిధంగా దర్యాప్తు అధికారులకు ఇచ్చిన సూచనలు ప్రకారం వారు కష్టించి పనిచేసి బలమైన సాక్ష్యాలు ప్రవేశపెట్టడంతో ఈకేసులో శిక్షలు పడటం సాధ్యమవుతుంది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్‌ను, అప్పటి పొదలకూరు సిఐ కె.శ్రీనివాసరావును, ప్రస్తుత సీఐ శివరామకృష్ణ రెడ్డి, ఎస్ఐ సుమన్, పోక్సో కోర్టులైజన్ ఆఫీసర్ ఏఎం.బాదుషా, ఏఎస్ఐ శ్రీనివాసులు రెడ్డిని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఈ సందర్భంగా అభినందించారు.

# దీన దయాల్ ఉపాధ్యాయకు నివాళి : బీజేపీ నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలపేటలో ఇరుకళల పరమేశ్వరి దేవాలయం వద్ద పండిట్ దీన్ దయాల్ స్తూపం ఏర్పాటు, బీజేపీ సిద్ధాంతకర్త దీన దయాల్ ఉపాధ్యాయకు బీజేపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ.. పదవులతో సంబంధం లేకుండా బీజేపీ సిద్ధాంతంకు కట్టుబడి రాజకీయ క్షేత్రంలో పనిచేస్తున్నామన్నారు. ప్రపంచంలోని రాజకీయ పార్టీలకు భిన్నంగా విలక్షణమైన సిద్ధాంత రూపకర్త దీనదయాల్ ఉపాధ్యాయ. దేశ స్వాతంత్ర తర్వాత ప్రధాని నెహ్రూ పాశ్చాత్య పారిశ్రామికరణ. విదేశీ ఆర్థిక విధానాలను అనుసరించారు. అది గమనించిన దీనదయాల ఉపాధ్యాయ పాశ్చాత్య విధానాలకు-కమ్యూనిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ధర్మ ఆధారిత సిద్ధాంతాన్ని రూపొందించారు. ఆధ్యాత్మికత నైతిక విలువలు త్యాగంతో కూడిన ఏకాత్మత మానవతావాదం సిద్ధాంతాన్ని రూపొందించారు. రాజకీయాలలో కొనసాగే వారు భౌతిక సంపదల మోహంలో పడకుండా సంతృప్తితో జీవించాలని సిద్ధాంతంలో పేర్కొన్నారు. వ్యక్తి ప్రయోజనాలు కంటే సమిష్టి ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఇచ్చారు. ధర్మం ఆధారంగా రూపొందిన ఏకాత్మత సిద్ధాంతం పై బ్రిటన్ పార్లమెంటులో విస్తృతంగా చర్చ జరిగిన అంశాన్ని కూడా రమేష్ పేర్కొన్నారు. ఆ సిద్ధాంతానికి ఆకర్షితులై పదవులతో సంబంధం లేకుండా నేడు బీజేపీ రాజకీయాలలో కొనసాగుతున్నామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కందికట్ల రాజేశ్వరి, అల్లూరు నాగేంద్ర సింగ్, ముదగ నరేష్, ఏవి సుబ్బయ్య, గంగుల జనార్దన్, పేట రమణయ్య, గంధవల దసరామయ్య, కందుకూరు శివ కుమార్, చిరమణ వెంకట కృష్ణయ్య, రఘు రామయ్య, టి.శ్రీనివాసులు, ముజీబ్ విజయశ్రీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో మేగా రక్తదాన శిబిరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవ పక్షోత్సవాలు భాగంగా గురువారం ఉదయగిరి మెయిన్ రోడ్ లోశోభా కాంప్లెక్స్‌లో జరిగింది. నరేంద్ర మోడీ 75 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా 76 వసంతలకే 76 యూనిట్లు రక్తనాళం బీజేపీ నాయకులు సభ్యులు మోడీ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసినారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి బీజేపీ మండల అధ్యక్షురాలు విజయ లక్ష్మి మండల ప్రధాన కార్యదర్శిలు మూలే మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీహరి మండల సేవా ప్రముఖ భూపాలం కార్తీక్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి బిజెపి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి నారాయణరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# చేజర్లలో ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలం కేంద్రం నందు చేజర్ల బీజేపీ మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ వారి సంస్థ ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కిష్టయ్య పాల్గొన్నారు. ప్రధాని జన్మదినం వేడుకలలో 75మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ వారు మాట్లాడుతూ.. ఎన్నడూ లేని విధంగా మండలంలో 75 మంది ఇవ్వడం ఇదే మొదటి సారి అనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల బీజేపీ ఇన్‌చార్జ్ భరత్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు శివారెడ్డి, సీనియర్ నాయకులు జగ్గారెడ్డి, కోటేశ్వరరెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ హి సేవ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలో గురువారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ జలదంకి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చైతన్య ఆధ్వర్యంలో స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేశారు. పరిసరాలను పరిశుభ్రం చేయడంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగేలా చర్యలు తీసుకున్నారు. స్వచ్ఛభారత్ హీ సేవ పక్షోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని మేనేజర్ చైతన్య తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారతంలో పాల్గొని, గ్రామాల పరిశుభ్రతను కాపాడాలన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఆహ్లాదం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు స్టాఫ్ జి.విష్ణు ప్రియ, డి.మురళీకృష్ణ, ఎం.వెంకటసాయి, వెంకటనారాయణ, నాయకులు ముడి కిషోర్ రెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ రైతులకు వాల్యూ చైన్ క్లస్టర్- నూనె గింజల శిక్షణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా ముత్తుకూరు మండలంలోని నారికేళపల్లి, పంటపాలెం గ్రామంలోని వేరుశెనగ రైతులకు జాతీయ ఆహార నూనె గింజల పథకంలో భాగంగా వాల్యూ చైన్ క్లస్టర్- నూనె గింజల శిక్షణ కార్యక్రమం వ్యవసాయ శాస్త్రవేతలు, వ్యవసాయశాఖ అధికారుల సమక్షంలో నారికేళపల్లి గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమాన్ని జరిపారు. పొదలకూరు వ్యవసాయ పరిశోదనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త ప్రసన్న రాజేష్ రైతులతో వేరుశెనగ పంటలో పాటించవలసిన యాజమాన్యం పద్ధతులు గురించి, మేలైన అధిక దిగుబడి విత్తన రకాలు గురించి, చీడపీడలు తట్టుకొని అధిక దిగుబడి సాధించడానికి సాగులో పాటించవలసిన మెలకువలు గురించి తెలియజేశారు. వేరుశనగ సాగులో ముఖ్యంగా 200 కేజీల జిప్సమ్‌ను ఒక ఎకరానికి తొలి పూత దశలో మొక్క మొదలు దగ్గర వేయడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చునని, దుక్కిలో వేయడం వలన ఆశించిన ఫలితాలు ఉండవని తెలియజేశారు. దీనితోపాటు సూక్ష్మ పోషకాల వాడకం, విత్తన శుద్ధి చేయడం మొదలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. మండల వ్యవసాయాదికారిణి జ్యోత్స్నా రాణి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా అందించే పథకాలు గురించి, కౌలుదారుల హక్కు చట్టం గురించి వివరించి కౌలు రైతు ధ్రువీకరణ పత్రాలు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఇఫ్కో మేనేజర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వాడడం వలన పంటలపై చీడ పీడల తాకిడి అధికమై పంటనష్టం కలగడంతోపాటుగా పురుగు మందులు రూపంలో సాగు ఖర్చు పెరుగుతుందన్నారు. దీనితోపాటు నేల సారం కోల్పోతుంది. భూగర్భ జలాలు కలుషితం అవుతాయన్నారు. రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డిఏపి వంటిఎరువులను పిచికారీ చేసినట్లుయితే సాగు ఖర్చు తగ్గడమే కాకుండా కావలసిన మేరకే పోషకాలు మొక్కలకు అందుతాయి తద్వారా చీడపీడల బెడద తగ్గడం వలన పురుగుమందుల పిచికారీ తగ్గుతుంది తద్వారా ఆరోగ్యాకరమైన పంటలు పండించవచ్చునని రైతులకు తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారి దేవరాజ్, గ్రామ వ్యవసాయ సహాయకులు కరీం, రమణమ్మ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలోస్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యశాల డీడీఓ కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ శ్వేత మాట్లాడుతూ.. స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు బిడ్డ పుట్టినప్పుడు నుండి తమ ఆరోగ్యం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలతోపాటు ఇతర ప్రత్యేక సేవలను అందించేందుకు అవసరమైన చర్యల గురించి తెలియజేయడమే ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. అదేవిధంగా 12 సంవత్సరాల తర్వాత యుక్త వయసులో బాలికలకు నెలసరి సమస్యలు గర్భధారణ ప్రసవం తదితర సమస్యలు ఉంటాయని వాటన్నిటి నుంచి రక్షణ కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశింపబడిందని తెలిపారు. బాలికలు ఆరోగ్యవంతంగా ఉంటే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని అందుకోసమే ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం ద్వారా అందించే అన్ని సేవలను సద్వినియోగపరుచుకోవాలని తద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. ఎస్ఎన్ఎస్‌పి కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడిందని ఆయన తెలియజేశారు. పట్టణంలోనే ప్రతి సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆ ప్రాంత వాసులకు అన్ని విధాల వైద్య సేవలు అందించేందుకు రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల కు చెందిన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు కౌమార దశలో ఉన్న బాలికలు వారి సమస్యలను గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత ఆరోగ్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ముష్వీర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ హుస్నా డాక్టర్ అన్వేష్ డాక్టర్ వైద్యశాల సిబ్బంది సర్పంచి ఎన్.సుజనా నాయకులు దేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి బిజెపి మండల కన్వీనర్ దేగా మధు యాదవ్ మెంటా రమేష్ వైద్యశాల కమిటీ సభ్యులు ఎమ్మెస్ నాయుడు తదితరులు ఉన్నారు.

## కాత్యాయని అలంకారంతో.. అన్నపూర్ణాదేవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవరోజైన గురువారం వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీకాత్యాయని అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శివకుమార్‌శర్మ (శివయ్యస్వామి) ఆధ్వర్యంలో అమ్మవారికి పీఠార్చనపూర్వక సామూహిక లలితాసహస్రనామ కుంకుమార్చనను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికంగా పాల్గొనగా మహిళా భక్తులు మరింతగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మేళ్ళచెరువు సంతోష్‌కుమార్‌స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## ఆనంని కలిసిన వైసీపీ నాయకులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గం చింతారెడ్డిపాళెంలోని వారి నివాసం నందు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బూత్ కమిటీ వింగ్ అధ్యక్షులు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుల అయిరెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా సెక్రెటరీ బోయళ్ళ ఆదిరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## ఏపీ ఎన్‌జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాన్ గేజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏపీఎన్‌జీఓ వింజమూరు తాలూకా పరిధిలో ఉన్న కలిగిరి, వింజమూరు, కొండాపురం మండలాల్లో ఆ సంఘ అధ్యక్షులు వెలుగోటి మధు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు అన్నీ శాఖల గవర్నమెంట్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు జరుగుతున్నది. నవంబర్‌లో ఎన్నుకోబోవు ఏపీఎన్‌జీవో వింజమూరు తాలూకా కార్యవర్గం ఎన్నికలు నేపథ్యంలో ఈ సభ్యత్వ నమోదు జరుగుతుందని అధ్యక్షులు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, వారి శ్రేయస్సు కొరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం ముందుంచే ఏకైక ఉద్యోగుల సమాఖ్య ఏపీఎన్‌జీవో అని, అందరు ప్రభుత్వ ఉద్యోగులు శ్రేయస్సు కొరకు ఈ సమాఖ్యలో చేరి సభ్యత్వం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీవో కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వాటిపట్ల తగిన జాగ్రత్తలు వహించాలని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కార్తీక్ తెలిపారు. ప్రస్తుతం వైరల్ జ్వరాలు జలుబు దగ్గు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని సరైన సమయంలో తగిన చికిత్స చేయించుకోవాలన్నారు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే విధంగా తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆహార నియమాలను సరైన విధంగా ఎంచుకోవాలన్నారు. వైరల్ జ్వరాలు వచ్చినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య సలహా మేరకు చికిత్స తీసుకోవాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు అనుగుణంగా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.

## పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని గురువారం సౌత్ రాజుపాలెం పరిధిలోని పలు అంగన్వాడి సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వి.శకుంతలమ్మ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఊబకాయం అంటే ఏమిటి దీని వలన కలిగే సమస్యలను వివరంగా వివరించారు. శరీరంలో అధిక మొత్తంలో కొవ్వు పేరుకుపోవడం వలన ఊబకాయం సమస్య వస్తుందని ఇది సాధారణ బరువు కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని ఊబకాయం అంటారు. ఇది తెలుసుకోవడానికి బాడీ మాస్ ఇండెక్స్ ఉపయోగిస్తారు. దీనివలన గుండె సమస్య, మధుమేహం, గురక, కీళ్ల నొప్పులు, కొన్ని రకాల క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని తల్లులకు అవగాహన కల్పించారు. దీనిని నివారించడానికి ఆయిల్ ఫుడ్ తగ్గించాలి, తరచు వ్యాయామం, యోగ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం టి.హైమావతి, అంగన్వాడి టీచర్లు పద్మప్రియ, నరసమ్మ, ప్రసన్న, ఆశ వర్కర్లు రాజేశ్వరి, సిపోర అంగన్వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

### కొండాయపాలెం రైల్వే గేటు వద్ద

# బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 21వ డివిజన్ పరిధిలోని కొండాయ పాలెం రైల్వే గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ 20, 21వ డివిజన్ సిపిఎం శాఖల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం కొండాయ పాలెం రైల్వే గేటు వద్ద సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా కొండాయపాలెం రైల్వే గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఇక్కడ తక్షణం బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ కొండా ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ పాత్రంలో చాలా మంది భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, వివిధ వృత్తులు చేసుకునే పేదవారు, ఉద్యోగాల నిమిత్తం వెళ్లే ఉద్యోగులు ఎక్కువగా ఈ గేటు నుంచి ప్రయాణం చేస్తున్నారని, ఎక్కువ సమయం గేటు వద్ద వేచి చూడవలసిన పరిస్థితి ఉన్నదని, తక్షణం ప్రభుత్వం స్పందించి బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కె.పెంచల నరసయ్య మాట్లాడుతూ.. ఇక్కడ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఈ ప్రాంత అవసరాల దృష్ట్యా బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపడితే స్థానిక ప్రజలకు తక్కువ నష్టంతో ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం ఆ దిశగా నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం రూరల్ కమిటీ సభ్యులు పోతు రాజు శ్రీనివాసులు మాట్లాడుతూ.. కొండాయపాలెం గేట్ వద్ద నిత్యం వందలాది వాహనాలు నిలిచి ఉంటాయని, మూడో రైలు మార్గం వేసాక ఎక్కువ సమయం గేటు మూసి వేసి ఉండడం వల్ల వివిధ అవసరాల నిమిత్తం వెళ్లే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ఇక్కడ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కాకుండా బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపడితే స్థానిక ప్రజలకు నష్టం లేకుండా ఉంటుందని, బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈరోజు, రేపు రెండు రోజుల పాటు సంతకాలను సేకరిస్తామని, 29వ తేదీన గ్రీవెన్స్ డే సందర్భంగా సేకరించిన సంతకాలతో కలెక్టర్‌కి, రైల్వే అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. వందలాదిగా ప్రజలు స్వచందంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రూరల్ కమిటీ సభ్యులు ఎం.సుధాకర్, సిఐటియు నాయకులు వై.రంగయ్య, 25వ డివిజన్ శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి, 20వ డివిజన్ శాఖ కార్యదర్శి ఎన్.రమణయ్య, 21వ డివిజన్ సిపిఎం శాఖల కార్యదర్శులు సిహెచ్ రత్నం, అల్లూరు శ్రీనివాసులు, మహిళ సంఘం రూరల్ నాయకులు ఎస్.వరలక్ష్మి పార్టీ సభ్యులు, డి మార్ట్ ఆటో స్టాండ్ కార్మికులు వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమాఖ్య ఈసీ సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల సమాఖ్య ఏసీ సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు మహేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఏపీఎం సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనిధి బ్యాంకు ఉన్నతీ సిఏ ఎఫ్ రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడం అంశాలపై తెలియజేశారు. అలాగే మన డబ్బులు మన లెక్కలు ప్రతి సభ్యురాలుకు సంబంధించిన లావాదేవీలు వారి మొబైల్ ద్వారా తెలుసుకొనేందుకు ఏ విధంగా నమోదు చేసుకోవాలో తెలియజేశారు. అలాగే మండల సమాఖ్యలోని సంఘబంధ సభ్యులు అర్హత కలిగినటువంటి వారు పశువులు గేదెలు కోళ్లు సంబంధించిన యూనిట్లు నెలకొల్పుకునేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వివో సమావేశాలు సక్రమంగా క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే ఆ సంఘానికి మంచి పేరు రావడంతో పాటు అధిక రుణాలు ఇచ్చేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు సునీత సుశీల లక్ష్మికుమారి విజయమ్మ ఎప్బి ఓపి ఆదిలక్ష్మి అకౌంటెంట్ సువార్తమ్మ సంఘబంధసభ్యులు తదితరులు ఉన్నారు.

# పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో గురువారం నాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు మూడమాల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ పునాదులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ముఖ్య గ్రంథమైన ఏకాత్మ మానవతావాదంలో నుంచి ఆవిర్భవించిందన్నారు. ప్రపంచంలోనే మనుషులంతా సమానమే అన్న గొప్ప సత్యాన్ని తెలిపిన మహోన్నత వ్యక్తి ఎవరంటే దీన దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ, మేకిన్ ఇండియా, వోకల్ ఫర్ లోకల్, వంటి కార్యక్ర మాలు ఆయన సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఉన్నాయని తెలిపారు. దీనదయాళ్ సిద్ధాంతాలను ప్రపంచంలోని అనేక దేశాలు పరిశోధన చేశాయని, పూర్తిగా విశ్వమానవ శ్రేయసుకు ఉపయోగపడే సిద్ధాంతాలు కావడంతో, అనేక అంతర్జాతీయ సంస్థలు సైతం ఏకాత్మత మానవతావాదంపై పరిశోధనలు చేసి దానిలోని సత్యాలను తెలుసుకున్నాయని తెలిపారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ విధానాలను వ్యతిరేకించి, ఒక వర్గానికి మాత్రమే మీరు చేసే ఆయన సంస్కరణలను తిప్పి కొట్టి, అందరికీ సమానత్వం అభివృద్ధి లభించాలనే లక్ష్యంతో భారతీయ జన సంఘ్‌ను అప్పట్లో స్థాపించడం జరిగిందని తెలిపారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమం ద్వారా అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, మొక్కే అమ్మ నినాదంతో పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.

# పార్ట్ టైం ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత 18 సంవత్సరాలుగా కేజీబీవీ, విద్యాలయాల్లో అధిక పని భారంతో ఫుల్ టైమ్ మహిళా ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో వారికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని గురువారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శాసనమండలిలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేసేందుకు జీవో నెంబర్లు 24, 40, 5 ఇలా మూడు జీవోలు జారీ చేసినప్పటికీ వారికి ఇంతవరకు ఎంటిఎస్ అమలు జరగలేదన్నారు. కనుక ప్రభుత్వం కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు తప్పనిసరిగా ఎంటిఎస్ అమలు చేయాలని శాసనమండలి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్‌గా పనిచేస్తున్న వారు ఫుల్ టైం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరికి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ నుంచి ఒకేషనల్ టీచర్ హోదా కల్పించి ఎంటిఎస్ అమలు చేయాలని శాసనమండలి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

# కృష్ణపట్నం పోర్టు నుండి ప్రధమంగా రాక్ పాస్పేట్ రవాణా




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆసియా ఖండంలో అతిపెద్ద ఓడరేవు ఘనవిజయం సాధించింది. అదాని కృష్ణపట్నం పోర్టుద్వారా తొలిసారి రాక్ ఫాస్పేట్ రవాణా చేశారుఅదానీ పోర్ట్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ యొక్క అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఈ నెలలో రెండు ముఖ్యమైన కార్యాచరణ మైలురాళ్లను నెలకొల్పింది. కృష్ణపట్నంపోర్టుఅత్యంత సమర్థవంతమైన, వినియోగదారుల కేంద్రీకృత ఓడరేవులలో ఒకటిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ కోసం 1,84,649 మెట్రిక్ టన్నుల దిగుమతి చేసుకున్న ఇనుప ఖనిజాన్ని మోసుకెళ్తున్న ఎంవి యూరిబియా నౌక ఐదో నెంబర్ వద్ద ఈనెల 22వ తేదీన కేవలం 24 గంటల్లో 61,500 మెట్రిక్ టన్నుల అత్యధిక డిశ్చార్జ్ రేటును సాధించింది.కార్యాచరణ సామర్థ్యం టర్న్‌రౌండ్లో కొత్త రికార్డును నెలకొల్పింది. ఈ విజయం వివిధ విభాగాల సమన్వయం, అంకితభావం, జట్టు కృషి వలన సాధించామని అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ సీఈవో జగదీష్ పటేల్ గురువారం తెలిపారు. తన సరుకు రవాణాను మరింత బలోపేతం చేస్తూ, ఎకెపిఎల్ ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో తొలిసారిగా రాక్ ఫాస్ఫేట్‌ను విజయవంతంగా రవాణా చేసింది. కొత్త కస్టమర్ అయిన బ్లూ ఫాస్పేట్ లిమిటెడ్, కడప జిల్లాలోని తన ప్లాంట్ కోసం ఎంవి గ్లామర్ నౌకలో 13,100 మెట్రిక్ టన్నుల తీసుకొచ్చినట్లు సీఈఓ తెలియజేశారు. కృష్ణపట్నం పోర్టు సామర్థ్యం, సేవలు వలన బ్లూ ఫాస్ఫేట్ లిమిటెడ్, భవిష్యత్లో రాక్ ఫాస్ఫేట్ సరుకులన్నింటినీ తమ పోర్టు ద్వారా రవాణా చేస్తుందని ఆయన తెలియజేశారు. మార్కెట్ మ్యాపింగ్ ద్వారా అవకాశాలను గుర్తించడంలో ముడి పదార్థాల అవసరాలకు ఓడరేవును ఇష్టపడే పోర్టుగా ఉంచడంలో ఎకెపిఎల్ మార్కెటింగ్ బృందం సాధించిన విజయంగా సీఈఓ అభివర్ణించారు. అత్యధిక డిశ్చార్జ్ రేటుతోపాటు కొత్త సరుకు రవాణా అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ద్వారా జరగడం శుభపరిణామని సీఈవో అన్నారు.

# హెల్మెట్ ధారణతప్పనిసరి : మాలకొండ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** సమాజంలో ద్విచక్ర వాహన చోదకులుహెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా రక్షణ పొందాలని లోక్ అదాలత్సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికారిక సంస్థ ఆదేశాల మేరకు మోటారు వాహనాల చట్టం హెల్మెట్ దారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా మాలకొండరెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్లు ద్విచక్ర వాహన చుధకులు వాడకుండా వాహనాలు నడిపితే వారికి అపరాధ రుసుము కూడా వేస్తారు కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని ద్విచక్ర వాహన చోదకులు ఈ చట్టాన్ని గౌరవించి హెల్మెట్ ధారణతప్పనిసరిగా వినియోగించి తాను రక్షణ పొంది కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రయాణంలో ప్రమాదాలు నుండి రక్షణ పొందాలి అంటే తప్పనిసరిగా హెల్మెట్ దారణ కచ్చితంగా అమలు జరపాలని ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# నాలుగేళ్లలో అనేక అభివృద్ధి పనులు : జడ్పీ చైర్ పర్సన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్‌గా 4 సంవత్సరాలు పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకొని 5వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జె.మోహన్ రావు, అన్ని విభాగాల కార్యాలయం సిబ్బందితో కలిసి గురువారం కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ మోహన్ రావు మాట్లాడుతూ.. ఈ నాలుగు సంవత్సరాలలో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల ప్రమోషన్లను, కారుణ్య నియామకాలు త్వరితగతిన భర్తీ చేసి అన్ని విధాలుగా జిల్లాను ముందడుగులో వుంచుటకు కృషి చేసిన చైర్ పర్సన్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఆనం అరుణమ్మ నాలుగు సంవత్సరాలు పదవి కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు, ఉద్యోగుల అంశాలు అన్ని విధంగా నెరవేర్చుటకు సహాయ సహకారాలు అందించిన ఉమ్మడి జిల్లాలోని అందరు జడ్పీటీసీ సభ్యులకు, సీఈఓ మోహన్ రావుకి, అన్ని విభాగాల కార్యాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సచివాలయంలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు లోని సచివాలయం 5 పరిధిలో గురువారం వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి, మహిళల సంపూర్ణ ఆరోగ్యం కొరకు 'స్వస్త్ నారి-సశక్తపరివార్ అభియాన్' (ఆరోగ్యవంతమైనమహిళ- శక్తి వంతమైన కుటుంబం) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా వైద్య ఆరోగ్య ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం వైద్యాధికారి మురళీధర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న వైద్య శిబిరాలు వలన మహిళల్లో వివిధ రకాలైన వ్యాధుల గురించి అవగాహన కల్పించి, వైద్య చికిత్సలు చేయటం జరుగుతుందని, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. శిబిరంలో ముఖ్యంగా ఎత్తు వయసుకు వచ్చిన బాలికలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలను గురించి తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిహెచ్ఓ సక్కుబాయి హెచ్ఈ వెంకటసుబ్బయ్య సూపర్వైజర్ వెంకటరెడ్డి లీలమ్మ ఎంఎల్‌హెచ్‌పి సునీత జానకి ఉషా విజయలక్ష్మి ఏఎన్ఎంలు షాకీరా సునీత మానస విజయశ్రీ విజయమ్మ చిన్నయ్య ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, ఎఫ్‌డిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లపరెడ్డి ప్రసన్న తదితరుకు షరతులతో కూడిన బెయిల్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా బందోబస్తు డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్‌ను అక్రమంగా కొట్టి గాయ పరిచారనే ఆరోపణలపై కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అతని అనుచరులపై పెట్టిన కేసులో రాష్ట్ర హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది వీరిలో ప్రసన్నతోపాటు బొబ్బల శ్రీనివాసరావు ఆనపల్లి ఉదయ్ భాస్కర్, కొండా శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు. నెల్లూరు పోలీసులు ప్రసన్న తదితరులను అరెస్టు చేసిన సందర్భంలో 50వేల రూపాయల పూచికత్తు తీసుకొని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది అలాగే ప్రతి రెండవ శనివారం సంబంధిత పోలీస్ స్టేషన్ కు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 లోపల హాజరై సంతకాలు పెట్టి రావాలని ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యే వరకు ఈ నిబంధన తప్పనిసరి అని న్యాయమూర్తి పేర్కొన్నారు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకూడదని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు విచారణ దర్యాప్తు నిమిత్తం ఎప్పుడు పిలిస్తే అప్పుడు ఆయన ముందు హాజరు కావాలని కూడా న్యాయమూర్తి ఆదేశించారు. అలాగే బెయిల్ పై విడుదలైన తర్వాత సాక్షులను ప్రలోభ పెట్టడం గాని బెదిరించడం కానీ హామీలు ఇవ్వడం కానీ చేయరాదని కూడా న్యాయమూర్తి పేర్కొన్నారు ప్రసన్న తదితరుల పాస్ పోర్టులు కూడా పోలీస్ స్టేషన్లో సరెండర్ చేయాలని రాష్ట్రం వదిలి వెళ్ళకూడదని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడితే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అనుమతితోనే వెళ్లాలని న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వి.లక్ష్మణరావు బెయిల్ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సౌత్‌మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కందమూరు సచివాలయం నందు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ పి.రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యాచరణతో ప్రతిష్మాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మహిళలకు సంబంధించి దీర్ఘకాలిక వ్యాధులను ముందుగా గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, మరింత మెరుగైన వైద్య సేవలు పొంది ఆరోగ్యపరంగా కుటుంబాలను బలోపేతం చేయడం కోసం అలాగే మహిళలు ఆరోగ్యంగా బాగుంటే, ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా ఉండడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని డాక్టర్ పి.రవీంద్రనాథరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కందమూరు గ్రామ నాయకులు, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వైలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక స్టైఫీ, డాక్టర్ అర్షద్ హుస్సేన్ డాక్టర్ యూసఫ్ అలీ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టే పాటి అశోక్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

### బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న

## 13 మంది ట్రాన్స్ జెండర్స్ అరెస్ట్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మినీ బైపాస్‌లోని వెంగమాంబ డాబాలో 15వ తేదీ నాడు బెదిరిస్తూ, బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు అన్న విషయమై డాబా మేనేజర్ హేమంత్ బుధవారం బాలాజీ నగర్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు రిజిస్టర్ చేసి 13 మంది ట్రాన్స్ జెండర్ లను వెంకయ్య స్వామి గుడి దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ జెండర్ సమీరా ఇంటిదగ్గర గురువారం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెడుతున్నట్లు సీఐ సాంబశివరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలాజీ నగర్ పరిధిలో ఎక్కడైనా ట్రాన్స్ జెండర్లు బలవంతపు వసూళ్లకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## దగ్గోలు వేణురెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముని రెడ్డి సాయి లతా మెడికల్స్ తమ్ముడు దగ్గోలు వేణు రెడ్డి ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు శ్రీకాళహస్తి పట్టణం 19వ వార్డులో వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు గోరా, కంట ఉదయ్ కుమార్, ఫజల్, ముని కృష్ణారెడ్డి, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన అంజూరు, వైసీపీ నేతలు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** తొట్టంబేడు మండలం కనపర్తి గ్రామంలో పోతురాజు పెంచలయ్య తల్లి పోతురాజు వెంకటమ్మ అనారోగ్యంతో మరణించారు, వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించిన. అనంతరం వారి కుటుంబ సభ్యుని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అంజూరు లక్ష్మణ గిరిబాబు, కనపర్తి వెంకటేష్, అంజూర్ రుద్రయ్య, అంజూరు వసంతయ్య, కనపర్తి రాజా,కిష్టయ్య, భాను, సురేష్, నెలవలి ప్రసాద్, తదితరులు సంతాపం తెలియజేశారు.

## సిద్ధాంతకర్త దీన్‌దయాళ్‌కు ఉపాధ్యాయుల ఘన నివాళి

**గుడిపాల, మేజర్‌న్యూస్ :** పూర్వ జనసంఘ్ నేత, బిజెపి సిద్ధాంతకర్త, ఏకాత్మతా మానవతా వాద సిద్ధాంతాన్ని రూపకల్పన చేసిన మహనీ యులు, అంత్యోదయ లక్ష్య సాధన సృష్టికర్త పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ 109 వ జయంతి కార్యక్రమాన్ని నేడు గుడిపాల మండల ఆరోగ్య కేంద్రం వద్ద స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ చేపట్టి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని, పండిట్ దీన్ దయాళ్‌కి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిట్టిబాబు కొల్లా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ గురించి మాట్లాడుతూ ఓ వైపు క్యాపిటలిజం, మరోవైపు కమ్యునిజం ప్రపం చాన్ని అశాంతిలో అభద్రతా భావంలో నెట్టేసిన వేళ, ప్రపంచ మానవాళి శాంతి, సంతోషాల కోసం, పోటీ ప్రపంచ హృదయంలో మానవ త్వాన్ని మళ్ళీ బ్రతికించడం కోసం ఏకాత్మ మానవ దర్శనం పేరుతో మానవ సమాజానికి సంజీవని అందించిన మహాఋషి దీన దయాళ్ ఉపాధ్యాయ అని తెలిపారు ఈ సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా, సోమనాథ్ గౌడ్, గోపి, చంద్రం, ఏలుమలై, నంది మాధవ, శేఖర్, మురారి గోపి, నాటామ్ పెరుమాళ్, శోభన్ బాబు, రెడ్డి మస్తాన్, రాజేష్, గోపి, వాణిశ్రీ, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపొందిన ఉపాధ్యాయులకు ఘనసన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏపి కాట్వా నాయకులుగా ఉంటూ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను బలిజసేవాఫౌండేషన్, ఏపికాట్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కలిగిరిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నెల్లూరు రూరల్‌మండల ఎంఈవో1గా పదోన్నతి పొందిన చెంజి హరిబాబు, వరికుంటపాడు ఎంఈవో1గా పదోన్నతి పొందిన గుత్తి కొండయ్య, కొండాపురం మండల ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన అడపా సూర్యప్రకాష్‌రావులను శాలువాలు, పుష్ప గుచ్ఛాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వారి సేవలను నాయకులు కొనియాడారు. బలిజసేవాఫౌండేషన్ అధ్యక్షుడు, నెల్లూరు డెల్టా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ పోకల రవి చేతులమీదుగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న విద్యుత్‌శాఖ డియి పి.సుధాకర్, కలిగిరి ఏడిఈ ఎం.కృష్ణమోహన్, ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావులు ప్రసంగించగా ఏపికాట్వా జిల్లా అధ్యక్షుడు, బిఎస్ఎఫ్ ఉదయగిరి నియోజకవర్గ ఇసిమెంబర్ దోర్నాల వెంకటరామ్మోహన్ అధ్యక్షతవహించారు. కలిగిరి కాపు నాయకులు ఊచా మాల్యాద్రి, బండారు చిన మాల కొండయ్య, నిశ్శంకర రామయ్య, దాసరి నాగేశ్వరరావు, గడ్డం కోటేశ్వర రావు, సుద్దాల మోహన్, దాడి నరసయ్య, మలిశెట్టి సుబ్బయ్య, కాపు యువనాయకులు నిశ్శంకర సురేష్, గంగిశెట్టి నాగేంద్ర, కృష్ణంశెట్టి దిలీప్, మలిశెట్టి ప్రసాద్, కిలారి చినవెంగయ్య, సుద్దల శ్రీనివాసులు, ఏపికాట్వా ఉదయగిరి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి గాండ్ల బాలవెంగయ్య, మహిళా కార్యదర్శి కర్తన అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎఫ్ కార్యాలయం ప్రారంభం శుభపరిణామం : డాక్టర్ పోకలరవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బలిజసేవాఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభించడం శుభపరిణామం, ఉపయోగకరమని నెల్లూరు డెల్టా హాస్పిటల్ ఎండి, ప్రముఖ పల్మనాలజిస్ట్, బిఎస్ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ పోకల రవి పేర్కొన్నారు. బుధవారం రాత్రి కలిగిరిలో ఏర్పాటు చేసిన బిఎస్ఎఫ్ కార్యాలయాన్ని డాక్టర్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫౌండేషన్‌కు కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యాలయం ఏర్పాటువలన అందరూ సమావేశమయ్యేందుకు, చర్చింకునేందుకు, సంస్థ కార్యకలాపాలను రూపొందించుకొని అమలుకు ప్రణాళికలు రూపొందించుకునేందుకు ఎంతో ఉపయోగంగా, సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. బిఎస్ఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించి మిగతా ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలిచిన కలిగిరి నాయకులను ఆయన అభినందించారు. కార్యాలయానికి గదిని ఉచితంగా సమకూర్చిన పొళ్ళ కాయల చినమంజారావును ఆయన అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యాలయం నుండి బిఎస్ఎఫ్ కార్యాకలాపాలను సమైక్యంగా నిర్వమించాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా డాక్టర్ రవిని బిఎస్ఎఫ్, ఏపి కాట్వా నాయకులు శాలువాలు, పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న విద్యుత్‌శాఖ డియి పి.సుధాకర్, కలిగిరి ఏడియి ఎం.కృష్ణమోహన్, ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావులు ప్రసంగించగా ఏపికాట్వా జిల్లా అధ్యక్షుడు , బిఎస్ఎఫ్ ఉదయగిరి నియోజకవర్గ ఇసిమెంబర్ దోర్నాల వెంకటరామ్మోహన్ అధ్యక్షతవహించారు. కలిగిరి కాపు నాయకులు ఊచా మాల్యాద్రి, బండారు చిన మాలకొండయ్య, నిశ్శంకర రామయ్య, దాసరి నాగేశ్వరరావు, గడ్డం కోటేశ్వరరావు, సుద్దాల మోహన్, దాడి నరసయ్య, మలిశెట్టి సుబ్బయ్య, కాపుయువనాయకులు నిశ్శంకర సురేష్, గంగిశెట్టి నాగేంద్ర, కృష్ణంశెట్టి దిలీప్, మలిశెట్టి ప్రసాద్, కిలారి చినవెంగయ్య, సుద్దల శ్రీనివాసులు, ఏపికాట్వా ఉదయగిరి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి గాండ్ల బాలవెంగయ్య, మహిళా కార్యదర్శి కర్తన అరుణ, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన వారందరికీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్‌కాలేజీల ప్రవేటీకరణ యోచన విరమించుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటీకరణ యోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆత్మకూరు జనవిజ్ఞానవేదిక నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావనికి వినతిపత్రం అందజేశారు. ప్రవేటీకరణ జరిగితే పేద, మద్య తరగతి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందిపడే పరిస్థితి, వైద్యవిద్యను కోల్పోయే పరిస్థితి ఏర్పడనుందని వారు పేర్కొన్నారు. విద్య,వైద్యం సేవాభావంతో ప్రభుత్వపరంగా కొనసాగితేనే పేద,మద్య తరగతి ప్రజలు పొందగలరన్నారు. కానీ ఈరెండు రంగాలనుండి ప్రభుత్వం వైదొలిగే ఆలోచనలు చేస్తుండడం విచారకరమని, ఈ యోచనలను విరమించుకోవాలని వారు కోరారు. వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిద్వారా నిర్వహించడమనేది ప్రమాదకరమైన పరిస్థితి అని వారు పేర్కొన్నారు. పేద, మద్య తరగతి విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షలా మారుతుందని, వైద్యరంగం వ్యాపార రంగంగా మారుతుందని, సేవాభావంతో నిర్వహించాల్సిన వైద్య వృత్తిని ప్రవేటు కళాశాలల్లో భారీ ఫీజులతో అభ్యశించేవారు సమాజానికి సేవచేసే అవకాశం ఉండబోదని వారు పేర్కొన్నారు. కళాశాలల్లో సీట్ల కేటాయింపులో అమలు చేయాల్సిన రిజర్వేషన్‌ను కూడా అమలుచేయలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి వైద్యవిద్యను ప్రభుత్వం ద్వారానే కొనసాగించాలని, ప్రవేటుపరంచేసే యోచనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఒంటేరు మల్లికార్జున, జెవివి నాయకులు షేక్ సంధాని, మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, సంధాని, ముజీబ్, నాగరాజులు పాల్గొన్నారు.



# శ్రీ బాలాత్రిపుర సుందరిగా భువనేశ్వరి దేవి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి, భువనేశ్వరి అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అద్భుతమైన అలంకారాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. సాయంత్రం 7 గంటల సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.

# ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయజనతాపార్టీ హైందవ సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఆత్మకూరులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయజనసంఘ్ వ్యవస్థాపకులు దీనదయాళ్ దేశానికి అనేక సేవలందించారని నాయకులు పేర్కొన్నారు. ఆయన మానవతావాది అని, ఏకాగ్రతావాది అని, ఆయన స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశాన్ని అత్యంత సమర్ధవంతంగా పాలిస్తూ అన్న వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు, అన్నిప్రాంతాలకు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు పేర్కొన్నారు. దీనదయాళ్ ఉపాధ్యాయ జీవిత విశేషాలను గురించి వారు వివరించారు. ఈకార్యమంలో బిజెపి సీనియర్ నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కరటంపాటి సుధాకర్, పట్టణ బిజెపి అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, నాయకుడు మద్దిరెడ్డి విజయభాస్కరరెడ్డి, యువనాయకుడు కుడుముల సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ విభాగాలను తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ కార్యాలయంలోని 4 అంతస్తులలో అన్ని విభాగాలను గురువారం తనిఖీ చేశారు. వివిధ విభాగాలలో జరుగుతున్న విధులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని గదులకు అవసరమైన మేరకు మరమ్మతు పనులను చేపట్టాలని, విద్యుత్ స్విచ్లు, ఫ్యాన్లు తదితర సామాగ్రి అవసరమైన మేరకు రిపేర్లు చేయించాలని సూచించారు. విభాగాలవారీగా నిర్దేశించిన సేవలను సమయంలోపు పూర్తిచేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఐదవ అంతస్తులో ఏర్పాటుచేసిన సోలార్ రూఫ్ టాప్ పనితీరును ఏఈ అర్చితను అడిగి తెలుసుకున్నారు.

# పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ ప్రాజెక్టు పరిధిలోని గురువారం కందమూరు అంగన్వాడి సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి.విజయలక్ష్మి, ఏ.సుబ్బమ్మ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. అలాగే గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లలు తీసుకోవలసిన సమతుల్య ఆహారం, నూనె, సాల్టు, చక్కెర వినియోగం తగ్గించాలని, తల్లిపాలు, చిన్నపిల్లలో స్థూల కాయం, బాల్య దశ, సంరక్షణ విద్య, మొదలైన వాటిపై అవగాహన నిర్వహించారు. అలాగే పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కే.రాజ్యలక్ష్మి, షైక్ మహిమల్లా, పద్మమ్మ, నాగమణి, అంగన్వాడి హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.

# 36కోట్ల కుళాయి పన్నులు వసూళ్లు చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై. నందన్ ఇంజనీరింగ్ రెవిన్యూ సిబ్బందితో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ నోటీసులు అందుకుని, బకాయిలు చెల్లించని బకాయిదారుల కొళాయి కనెక్షన్లను తొలగించవలసినదిగా కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థకు సంబంధించి కొళాయి పన్ను డిమాండ్ రూ.41 కోట్లకు గాను ఇప్పటివరకు కేవలం రూ.5 కోట్లు మాత్రమే వసూళ్లు చేశారని, ఇంకా రూ.36 కోట్లు కొళాయి బకాయిలు ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 13న నేషనల్ లోక్ అదాలత్ కోర్టు జరుగుతుందని కమిషనర్ సిబ్బందికి తెలియజేశారు. పై సమీక్ష సమావేశంలో కమిషనర్ అమెనిటీస్, అసిస్టెంట్ ఇంజనీర్ల వారీగా వారి పరిధిలోని బకాయిల వివరాలను విచారించి, ప్రతిరోజు ఎంతమంది బకాయిదారుల ఇళ్లకు వసూళ్ల నిమిత్తం తిరుగుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి అమీనిటి కార్యదర్శికి వారి సచివాలయ పరిధిలో ప్రతి ఇంటి యొక్క కుళాయికి సంబంధించిన వివరాలు కచ్చితంగా తెలిసి ఉండాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోకపోతే ఆ సిబ్బందిపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అనిల్ కుమార్, శేషగిరిరావు, అసిస్టెంట్ ఇంజనీర్లు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా నవీకరణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫారం 6లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయ్ కుమార్, టిడిపి రసూల్, వైఎస్ఆర్‌సిపి వెంకట శేషయ్య, కాంగ్రెస్ బాల సుధాకర్, బీఎస్పీ శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

# శ్రీ అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చిన శ్రీ రాజరాజేశ్వరి దేవి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీ అన్నపూర్ణ అలంకారం చేయుట జరిగింది. అలంకారంకు ఉభయకర్తలుగా దేవిరెడ్డి శైలజమ్మ వ్యవహరించారు. అనంతరం సంపుటీకరణ చండీ హోమం జరిగింది. సంపుటీకరణ చండీ హోమం ఉభయకర్తలుగా శ్రీ వెంకటేశ్వర రావు సుజాతమ్మ వ్యవహరించారు. శ్రీ సుందరేశ్వరస్వామి ఆలయం నందు శ్రీ లలితా కుంకుమార్చన / మహాన్యాసంకు ఉభయకర్తలుగా శ్రీ నాగం మల్లికార్జునరెడ్డి, అమూల్య వ్యవహారించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పాలం కారంకు ఉభయకర్తలుగా శ్రీ బాలరథు కృష్ణ ప్రసాద్, సుహాసిని నెల్లూరు వారు వ్యవహరించారు. విశేష సంఖ్యలో భక్తులు ప్రదక్షిణలు చేసి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం శ్రీఘ్ర దర్శనం 300 రూపాయల టికెట్లు అందుబాటు లోకి తెచ్చారు. ఆ టికెట్‌పై 80 గ్రాములు 2లడ్డులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. సామాన్య భక్తులకు అందు బాటులో ప్రత్యేక దర్శనం 100/50 ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వాహ ణాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఏలూరు శిరీష ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# గజలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం

● నేడు ఆదిలక్ష్మి అమ్మవారు సంతాన లక్ష్మి భక్తులకు దర్శనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెంలో వేదగిరి క్షేత్రం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. ఈ సందర్భంగా దసరాలలో నాలుగవ రోజు గురువారం ఆశ్వీయుజ శుద్ధ చవితి రోజున ఆదిలక్ష్మి అమ్మవారు గజలక్ష్మి దేవిగా విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా దేవస్థాన ముఖ్య అర్చకులు అర్చకం మాధవగిరి భాస్కరాచార్యులు కలశ పూజ, విశేష కుంకుమార్చన శ్రీ సూక్త హోమం ఆదిలక్ష్మి అమ్మవారి ఉత్సవ మూర్తికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బీద రవిచంద్ర-జ్యోతి దంపతులు నిర్వహించినారు గజలక్ష్మి అలంకార సేవలో కార్యనిర్వహణాధికారి, భక్తులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేవస్థానము ఆధ్వర్యంలో భక్తులందరికీ తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు. భక్తులందరికీ అన్నదానం పథకంలోని అన్న ప్రసాదాలు వితరణ జరిగింది. శుక్రవారం ఆదిలక్ష్మి అమ్మవారు సంతాన లక్ష్మి అలంకారంలో దర్శనమివ్వనున్నారు. అలాగే స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారి మూలమూర్తికి ముఖ్య అర్చక భాస్కరాచార్యులు అర్చక కృష్ణమాచార్యులు అభిషేకం తిరుప్పావడ సేవ కార్యక్రమం, సుదర్శన హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సుదర్శన హోమం ఉభయకర్తలుగా ఫణి కుమార్ దంపతులు బెంగుళూరు వారు నిర్వహించారు.

# కాత్యాయిని దేవిగా అలంకరణలలో అమ్మవార్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాల్లో జరుగు తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగానాలుగో రోజు గురువారం ఆలయాల్లో అమ్మవార్లు విశేషఅలంకరణల లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సంద ర్భంగా సంతాన లక్ష్మి ఆలయంలో అమ్మ వారు, పార్వతి పరమేశ్వర ఆలయంలో అమ్మవారు కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

# గాయత్రీదేవిగా జ్వాలాముఖి అమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తరబలిజవీధిలో వెలిసి యున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 4వరోజు గురువారం ఉదయం 6గంటలకే మంగళవాయిద్యాలతో తోరణబంధన, గణ పతిపూజ, పుణ్యాహవచనం, అఖండదీపా రాధన, జ్వాలాముఖిఅమ్మవారి మంగళ స్నానం, విశేష అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవిఖడ్గమాలవిశేషపూజలు, మహిళలతో పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని శ్రీ గాయత్రీదేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ కర్తలుగా కొలగాని భాస్కరరావు-రమణమ్మ, కొలగాని వెంకటేశ్వరరావు -శిల్ప, కొలగాని ప్రసాద్-లక్ష్మి, చాతుర్యకౌశిక్, జ్వాలామోక్షిత్‌లు వ్యవ హరించారు. ఉభయకర్తల ఇంళ్ళవద్ద నుండి భాజాభజంత్రీలు, బాణా సంచాలతో ఊరేగింపుగా ఉభయాన్ని ఆలయానికి చేర్చారు. ఆలయ ప్రధానఅర్చకులు పి.శివకుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించారు.

# కోష్మాండదుర్గ అలంకారంలో మానసా దేవి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలలో భాగంగా గురువారం నాలుగవరోజు అమ్మవారిని కూష్మాండదుర్గ అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా వరికుంటపాడు లోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కుంకుమార్చన సహస్ర దీపాలంకరణ అర్చన అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలను పలు రకాల పుష్పాలతోనూ విద్యుత్ దీపాలతోనూ సుందరంగా అలంకరించారు.

# శ్రీ భవానిదేవి గా శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం అమ్మవారు భవానిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఒట్టూరు సురేంద్ర యాదవ్, కార్యనిర్వాహణ అధికారి వి.గిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మహిళపై దాడి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని ఎగువమిట్ట గ్రామానికి చెందిన మెనాటి స్వప్న (24)పై కుటుంబ విభేదాల కారణంగా ఏడు మంది మహిళలు దాడి చేసి, కారం పొడి కళ్లలో వేసిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు చేరుకొని బాధితురాలిని రక్షించారు. స్పందన లేక గ్రామ పెద్దలను వదిలి, బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పోలీసులు విచారణ ప్రారంభించారు.